




TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక


Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 136 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | మంగళవారం 22 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-


## వీర మరణం పొందిన పోలీసు కుటుంబాలకు

# కోటి పరిహారం.. ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం..

- వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు రూ.1కోటి నష్టపరిహారం
- పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- ఎస్ఐ,సీఐ స్థాయి అధికారికి రూ.1.25 కోట్లపరిహారం
- డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలు వీరమరణం పొందితే రూ. 1.50కోట్లు
- ఐపీఎస్‌లకు రూ.2కోట్లు పరిహారంగా ఇస్తామన్న సీఎం



**శాసనసభ / హైదరాబాద్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. విధుల్లో వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇకపై రూ.కోటి నష్ట పరిహారం ఇస్తామని తెలిపారు.కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్ కోటి రూపాయ లు అందజేస్తామ న్నారు. సబ్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ అడిషనల్ ఎస్పీ, ఎస్పీ లకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు, శాశ్వతంగా అంగవైకల్యం పొందిన కుటుంబాలకు ర్యాక్ అధికారులను బట్టి వారికి 50 లక్షల నష్ట పరిహారం చెల్లిస్తామని తెలిపారు. చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తామన్నారు. పోలీసులు సమాజానికి రోల్ మోడల్స్ అన్నారు.

మిగతా »»2లో

# తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్

## వాయిదాకు సుప్రీంకోర్టు నిరాకరణ



- గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమన్న కోర్టు
- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు త్రిసభ్య ధర్మాసనం నిరాకరణ
- ఈ రోజు నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

2

**ఢిల్లీ / శాసనసభ :** తెలంగాణ గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇవాళ్టి నుంచి పరీక్షలు జరుగుతున్న దశలో, ఇప్పటికే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుంటున్న వేళ గ్రూప్–1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని

# మంత్రులే కూలుస్తారని

## బండి సంజయ్ బాధపడుతున్నారు

2



- రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రహస్య స్నేహితుడని విమర్శ
- విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపే అవకాశముందన్న కేటీఆర్
- గ్రూప్ 1 విద్యార్థులు కోరితే తాము కోర్టులో కేసు వేశామన్న కేటీఆర్
- జర్నలిస్టులను తాను అవమానించానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రహస్య స్నేహితుడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మంత్రులే కూల్చేస్తారం టూ బండి సంజయ్ బాధపడి పోతున్నాడని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై దాడులు జరిగి 20 రోజులైనా ఎవరూ మాట్లాడటం లేదన్నారు.కర్ణాటకలో తమ ఎమ్మెల్యే లను బీజేపీ కొనుగోలు చేస్తోందని అక్కడి సీఎం సిద్ధరామయ్య చెబుతున్నారని, ఇక్కడ మాత్రం బీజేపీ, కాంగ్రెస్ రహస్య స్నేహాన్ని కొనసాగిస్తున్నా యని ఆరోపించారు.మీడియా సమావేశంలో మాట్లాడుతూ...కర్ణాటకలో అంతపెద్ద వాల్మీకి స్కాం జరిగి...అందులో తెలంగాణ కాంగ్రెస్ నేతల హస్తం ఉంటే ఇప్పటి వరకు ఒక్క అరెస్ట్ ఎందుకు జరగలేదో చెప్పాలన్నారు. అమృత్ స్కాంలో సీఎం బావమరిదికి కాంట్రాక్ట్ ఇచ్చి అవినీతి చేస్తున్నారని తాను కేంద్రమంత్రికి లేఖ రాసినా ఇప్పటికీ స్పందించలేదన్నారు. ఎవరికి ఎవరు దోస్తులో ప్రజలకు అ న్నీ తెలుసని వ్యాఖ్యానించారు. అవసరమైనప్పుడు అన్ని బయటపడతాయన్నారు.

**విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపే అవకాశం**

ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లుతమకుసమాచారం అందిందన్నారు.

## పెరిగిన ఔషధాల ధరలపై ప్రధాని

# మోడీకి బెంగాల్ సీఎం లేఖ..



**ఢిల్లీ / శాసనసభ :** మహారాష్ట్రలో ఇండియా కూటమిలో సీట్ల పంపకాలపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు శివసేన(యూబీటీ) నేతలు తెలిపారు. సీట్ల పంపకాలపై ఇండియా కూటమిలో విభేదాలు వచ్చినట్లు వార్తలు వినిపించాయి. శివసేన(యూబీటీ) ఒంటరిగా పోటీ చేస్తుందని వార్తలు షికార్లు చేశాయి. వదంతులకు ఫుల్‌స్టాప్ పెడుతూ సంజయ్ రౌత్ కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాలపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. శివసేన–కాంగ్రెస్ 210 సీట్లలో ఎంవీఏ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు గాను 210 స్థానాల్లో పోటీపై ప్రతిపక్ష పార్టీల మహా వికాస్ అఘాడి ఏకాభిప్రాయానికి వచ్చింది. ఈ పురోగతి ముఖ్యమైన విజయంగా పేర్కొంటూ శివసేన (యురీబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ ప్రకటించారు. మహారాష్ట్రను దోచుకుంటున్న శక్తులను ఓడించడమే ఇండియా కూటమి లక్ష్యమని అన్నారు."210 సీట్లపై ఏకాభిప్రాయానికి వచ్చాం. ఇది ఒక ముఖ్యమైన విజయం. ఉమ్మడి శక్తిగా ఎన్నికల్లో పోటీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మహారాష్ట్రను లూటీ చేసే శక్తులను ఓడిస్తాము." అని రాజ్యసభ ఎంపీ, శివసేనకు కీలక వ్యూహకర్త రౌత్ విలేకరులతో అన్నారు. ఎంవీఏలో శివసేన (UBT), NCP (శరద్ పవార్) మరియు కాంగ్రెస్ ఉన్నాయి. మరోవైపు పాలక మహాయుతిలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే శివసేన, బీజేపీ, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీల కూటమి ఉంది.

మిగతా »»2లో

## మహిళలకు సీఎం చంద్రబాబు దీపావళి కానుక..

# కొత్త పథకానికి శ్రీకారం

2



**అమరావతి / శాసనసభ :** ఏపీలో మరో సంక్షేమ పథకం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి కానుకను అందించనున్నారు.ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్–6లో భాగమైన ఉచిత సిలిండర్ల పథకానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నెల 31వ తేదీ నుంచి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించారు. ఏడాదికి రూ.2,684 కోట్లతో ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు.

# సీట్ల పంపకాలపై కుదిరిన డీల్..

## ఇండియా కూటమిలో ఎవరికెన్ని సీట్లంటే..!

2



# ప్రధాని మోదీ డిగ్రీపై వ్యాఖ్యలు...

## కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

2



- మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ వ్యాఖ్యల మీద గుజరాత్ వర్సిటీ పరువునష్టం దావా
- కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసిన ట్రయల్ కోర్టు
- సమన్లు కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్
- ట్రయల్ కోర్టు ఆదేశాల కొట్టివేతకు సుప్రీంకోర్టు నిరాకరణ



# ఈ నెల 23న వయనాడ్‌లో

## ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు

- నేడు మల్లికార్జున ఖర్గేతో ప్రియాంక గాంధీ భేటీ
- నామినేషన్ కార్యక్రమానికి హాజరుకానున్న ఖర్గే, సోనియా, రాహుల్, పార్టీ నేతలు
- కల్పేట బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక ర్యాలీ

మిగతా »»2లో

## ఉనికి కోసం బీఆర్ఎస్ గ్రూప్ -1

# అభ్యర్థులను రెచ్చగొట్టింది




**శాసనసభ / హైదరాబాద్ :** నుడా చైర్మన్ అభినందన సభలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ హయం సువర్ణ మయం కాబోతుందన్నారు. 10 ఏళ్లలో కేసీఆర్ ఇంట్లో నియామకాలు చేసుకున్నారు తప్ప నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగులకు ఏం చేశారని కేంద్ర మంత్రులు రోడ్లు ఎక్కి ఆందోళన చేస్తున్నారని ఆయన అన్నారు.

మిగతా »»2లో

## జయశంకర్ వర్సిటీలో అదనంగా 200 సీట్లు

## రూ.10 లక్షల కోర్సు ఫీజు రూ.5 లక్షలకు తగ్గింపు



హైదరాబాద్/రాజేంద్రనగర్, అక్టోబరు 21 / శాసనసభ : ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కోటా కింద అదనంగా 200 సీట్లను బీఎస్సీ(ఆనర్స్) వ్యవసాయ కోర్సులో పెంచుతున్నట్లు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు.ఈ సీట్లను కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేస్తామని సోమవారం ప్రకటనలో వెల్లడించారు. ప్రస్తుతం ప్రత్యేక కోటాలో ఉన్న బీఎస్సీ(ఆనర్స్) వ్యవసాయ కోర్సుకు 4 ఏళ్లకు కలిపి రూ. 10 లక్షల ఫీజు ఉండగా... దాన్ని రూ. 5 లక్షలకు తగ్గించినట్లు తెలిపారు.అలాగే ప్రవేశ సమయంలో ఒకేసారి రూ. 3 లక్షలు చెల్లించాలనే నిబంధన ఉండగా.. దానిని రూ. 65 వేలకు తగ్గించినట్లు వెల్లడించారు. పెంచుతున్న సీట్ల వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో రెండు, మూడు రోజుల్లో అందుబాటులో ఉంచుతామని వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ వర్సిటీ వీసీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య... సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు.

( మొదటి పేజీ తరువాయి )

## మహిళలకు సీఎం చంద్రబాబు దీపావళి కానుక.. కొత్త పథకానికి శ్రీకారం

మహిళా సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని%ా% దీపం పథకం గొప్ప ముందడుగు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ నెల 24 నుంచి బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సిలిండర్ తీసుకున్న 2 రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీ చేయాలని సీఎం సూచించారు.దీపం పథకం ఈ దీపావళి పండుగతో ఇళ్లల్లో వెలుగులు తెస్తుందన్నారు. దీపం పథకం అమలు, విధివిధానాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సమస్యలు ఉన్నా.. పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాలు విషయంలో ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ఈ నెల 31 తేదీన దీపావళి పథకం ప్రారంభించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ పారదర్శక విధానంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఎల్పీజి గ్యాస్ కనెక్షన్ కలిగి, అర్హతగల ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. ప్రతి నాలుగు నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఆయా లబ్దిదారు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహిళలకు ఇంటి ఖర్చులు తగ్గించాలనే ఆలోచనతో ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం వచ్చిందన్నారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ. 876లు కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్ కు 25ల సబ్సిడీ ఇస్తుండగా.. ప్రస్తుతం ప్రతి సిండర్ ధర రూ.851గా ఉందన్నారు. ప్రభుత్వంపై 2 వేల 684 కోట్ల అదనపు భారం పడుతుందని.. ఐదేళ్ళకు కలిపి 13వేల 423 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు.

### తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ వాయిదాకు సుప్రీంకోర్టు నిరాకరణ

ఈ నేపథ్యంలోనే మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సైతం త్రిసభ్య ధర్మాసనం నిరాకరించింది. ఈ సందర్భంగా మెయిన్స్ పరీక్షల నిర్వహణలో హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని కోర్టు గుర్తు చేసింది. నవంబర్ 20లోగా విచారణ పూర్తి చేయాలని హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇక ఇవాళ్టి నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. గడిచిన కొన్నిరోజులుగా పరీక్షలు వాయిదా వేయాలంటూ అభ్యర్థులు నిరసన చేపడుతున్న నేపథ్యంలో ఎగ్జామ్ సెంటర్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏకంగా 144 సెక్షన్ విధించడం గమనార్హం. అభ్యర్థులను, వారి హాల్ టికెట్లను, ఇతర గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుంది.

## ప్రధాని మోదీ డిగ్రీపై వ్యాఖ్యలు... కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

ప్రధాని నరేంద్రమోదీ డిగ్రీ విద్యార్హతపై వ్యాఖ్యల కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. కొన్నాళ్ల క్రితం ప్రధాని మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను గుజరాత్ యూనివర్సిటీ ఖండించింది. అంతేకాదు, ఢిల్లీ మాజీ సీఎంపై పరువునష్టం కేసు దాఖలు చేసింది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేసింది.ట్రయల్ కోర్టు ఇచ్చిన సమన్లను కొట్టివేయాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. విచారణ అనంతరం, ట్రయల్ కోర్టు ఆదేశాలను కొట్టివేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.

## ఈ నెల 23న వయనాడ్‌లో ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు

ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ ఈ నెల 23న వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నిక కోసం నామినేషన్ దాఖలు చేయనున్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి రాహుల్ గాంధీ పోటీ చేశారు. వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ నుంచి కూడా ఆయన పోటీ చేసి గెలిచారు. వయనాడ్ లోక్ సభ సభ్యత్వాన్ని వదులుకున్నారు. దీంతో వయనాడ్ లోక్ సభకు ఉపఎన్నిక అనివార్యమైంది.ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబానికే చెందిన ప్రియాంక గాంధీని బరిలోకి దింపుతోంది. ఈ మేరకు ఇప్పటికే ప్రకటన చేసింది. ఈ నెల 23న ఆమె నామినేషన్ దాఖలు చేయనున్నారు. ప్రియాంక గాంధీ ఈ రోజు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. ప్రియాంక గాంధీ నామినేషన్‌కు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ ఎదుట యూడీఎఫ్ కూటమి అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేస్తారని పార్టీ నేతలు వెల్లడించారు. అంతకంటే ముందు ఉదయం 11 గంటలకు కల్పేట కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక గాంధీ రోడ్డు షో నిర్వహిస్తారు.

# డైట్, కాస్మెటిక్ చార్జీలు 40% పెంపు?

- ఉన్నతాధికారుల కమిటీ సిఫారసు
- డిప్యూటీ సీఎం భట్టికి నివేదిక అందజేత
- 26న క్యాబినెట్ భేటీలో నిర్ణయం?
- 16 ఏళ్ల తర్వాత కాస్మెటిక్ చార్జీల పెంపు
- ఏడేళ్ల తర్వాత పెరగనున్న డైట్ చార్జీలు



హైదరాబాద్, అక్టోబరు 21 శాసనసభ : రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల నెలవారీ డైట్, కాస్మెటిక్ చార్జీలు పెరగనున్నాయి. ఇవి దాదాపు 40 శాతం మేర పెరిగే అవకాశాలున్నాయి. దీనివల్ల 7.65 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. చార్జీల పెంపు కోసం ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికారుల కమిటీ సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు నివేదికను సమర్పించింది. ప్రస్తుతమున్న చార్జీలకు అదనంగా 40 శాతం మేర పెంచాలంటూ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. 26న జరిగే క్యాబినెట్ సమావేశంలో కమిటీ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. నిజానికి సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలు 16 ఏళ్ల నుంచి , డైట్ చార్జీలు ఏడేళ్ల నుంచి పెరగడం లేదు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వీటి గురించి పెద్దగా పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత... ఈ చార్జీలను పెంచాలంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం తదితరులు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టికి విజ్ఞప్తి చేశారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి ఈ నెల 17న బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అధ్యక్షతన ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు కోసం ఈ కమిటీ పలు అంశాలను పరిశీలించింది. గత ప్రభుత్వం కాస్మెటిక్ చార్జీలపై నియమించిన కమిటీ 2023, మార్చి 1న ఇచ్చిన నివేదికను కూడా పరిశీలించింది. 2022, ఫిబ్రవరి 22న మహిళా శిశు సంక్షేమ శాఖ.... దివ్యాంగుల వసతి గృహాల్లోని విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలను పరిగణనలోకి తీసుకున్నది. అన్నీ పరిశీలించి 40 శాతం మేర నెలవారీ కాస్మెటిక్ , డైట్ చార్జీలను పెంచాలంటూ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ చార్జీలను పెంచడం వల్ల రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లోని 7,65,705 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని కమిటీ వివరించింది.

**కమిటీ సిఫారసు చేసిన డైట్ చార్జీలు(రూ.లలో)**

| తరగతి | ప్రస్తుతం | పెరిగితే |
|---|---|---|
| 3నుంచి – 7వ తరగతి వరకు | 950 | 1330 |
| 8నుంచి 10వ తరగతి వరకు | 1100 | 1540 |
| ఇంటర్ నుంచి పీజీ వరకు | 1500 | 2100 |
| కాస్మెటిక్ చార్జీలు (విద్యార్థినుల కోసం) | | |
| 3నుంచి 7వ తరగతి వరకు | 55 | 175 |
| 8నుంచి 10వ తరగతి వరకు | 75 | 275 |
| కాస్మెటిక్ చార్జీలు (విద్యార్థుల కోసం) | | |
| 3నుంచి 7వ తరగతి వరకు | 62 | 150 |
| 8నుంచి 10వ తరగతి వరకు | 62 | 200 |

## రైలు నిర్వహణ పై ఖచ్చితమైన భద్రతా పాటించాలి రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్








సికింద్రాబాద్/ కంటోన్మెంట్ / శాసనసభ ప్రతినిధి అక్టోబర్ 21 : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించి, ప్రామాణిక భద్రతా విధానాలను విధిగా పాటించాలని సిబ్బంది మరియు అధికారులకు సూచించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో రైలు కార్యకలాపాల నిర్వహణలో రైళ్ల భద్రతపై తీసుకోవాల్సిన చర్యలపై,సరుకు రవాణాపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాల భద్రతపై ఉద్ఘాటిస్తూ, రైలు కార్యకలాపాలలో సమన్వయం పాటించాలని,రైళ్లను నడుపుతున్నప్పుడు అన్ని భద్రతా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.నిర్ణీత నిబంధనల ప్రకారం భద్రతకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని,సిబ్బందికి ప్రామాణిక మార్గదర్శకాలను పునరుద్ఘాటించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ దక్షిణ మధ్య రైల్వే ఆర్.పి.ఎఫ్ చే అభివృద్ధి చేయబడిన లూకర్ స్టూడియోను ప్రారంభించారు.ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ తో పాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు పాల్గొన్నారు. సికింద్రాబాద్,హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు,నాందేడ్ మొత్తం ఆరు డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## పెరిగిన ఔషధాల ధరలపై ప్రధాని మోడీకి బెంగాల్ సీఎం లేఖ..

నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ ఇటీవల 8 ఔషధాల ధరలను 50 శాతం పెంచడానికి ఆమోదించింది. ఈ ఎనిమిది నిత్యావసర ఔషధాల ధరల పెంపుపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు.ఔషధాల ధరల నిర్ణయంపై పునరాలోచించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. పౌరుల సంక్షేమమే ప్రధానమని లేఖలో మమత ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా.. “సామాన్య ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఎనిమిది అవసరమైన ఔషధాల ధరలను పెంచే నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిందిగా సంబంధిత మంత్రిత్వ శాఖకు ఆదేశాలు జారీ చేయాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. సమతుల్య విధానాన్ని కాపాడటమే మా లక్ష్యం. పౌరుల సంరక్షణ మీ తక్షణ సూచనల కోసం వేచి ఉంది.” అని లేఖలో ప్రస్తావించారు.ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రకారం.. అక్టోబర్ 8న జరిగిన అథారిటీ సమావేశంలో డ్రగ్స్ (ధరల నియంత్రణ) ఆర్డర్, 2013లోని పారా 19 కింద ఇచ్చిన అసాధారణ అధికారాలను ఉపయోగించి ఈ నిర్ణయం తీసుకున్నారు. సరసమైన మందులను అందించే ఆదేశాన్ని రాజీ పడకుండా ఈ మందుల తయారీలో ఆర్థిక సాధ్యతను కొనసాగించడమే లక్ష్యం అని పేర్కొంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ పదార్థాల ధర పెరగడం, ఉత్పత్తి ఖర్చులు పెరగడం, మారకపు రేట్ల హెచ్చుతగ్గుల కారణంగా ఔషధ తయారీదారులు ధరలను సవరించారు.ఆస్తమా, గ్లాకోమా, తలసేమియా, క్షయ, మానసిక ఆరోగ్య రుగ్మతల వంటి చికిత్సలో ముఖ్య పాత్ర పోషిస్తున్న ఔషధాల ధరల పెరుగుదల ఆమోదం పొందింది. ఈ మందులు తరచుగా ప్రజారోగ్య కార్యక్రమాలలో మొదటి-లైన్ చికిత్సలుగా ఉపయోగించబడతాయి.

## ఉనికి కోసం బీఆర్ఎస్ గ్రూప్ -1 అభ్యర్థులను రెచ్చగొట్టింది

నిరుద్యోగులకు అన్యాయం జరగనివ్వమని, ఉనికి కోసం బి.అర్.ఎస్. గ్రూప్ బి1 అభ్యర్థులను రెచ్చగొట్టిందన్నారు మహేష్ కుమార్ గౌడ్ . కేటీఅర్, హరీష్ రావు రోడ్లు ఎక్కి తమాషాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఎన్నికల వరకే పార్టీలు, ఎన్నికలు అయ్యాక పార్టీలకు అతీతంగా జరిగే అభివృద్ధి కి ప్రతిపక్షాలు సహకరించాలన్నారు. దేశంలోనే మంచి క్యాబినెట్ తెలంగాణ లో ఉందని, నిత్యం ప్రజల్లో ఉండే నేతలే మంత్రులుగా ఉన్నారన్నారు మహేష్ కుమార్ గౌడ్. నామినేటెడ్ పదవుల్లో మొదటి నుంచి పార్టీలో ఉన్న కార్యకర్తలకు ప్రాధాన్యమని, పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను కాపాడుకుంటాం, న్యాయం చేస్తామన్నారు. జిల్లాకు త్వరలో మరో మెడికల్ కళాశాల మంజూరు కానున్నట్లు ఆయన తెలిపారు. 120 కోట్ల తో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ కళాశాల జిల్లాకు మంజూరు అయిందని, సీఎం కు విద్యా, వైద్యం, క్రీడల పై మక్కువ ఉందని, ఆ రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు మహేష్ కుమార్ గౌడ్.

( మొదటి పేజీ తరువాయి )

## రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మంత్రులే కూలుస్తారని బండి సంజయ్ బాధపడుతున్నారు: కేటీఆర్ ఎద్దేవా

విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ.300 యూనిట్లు దాటితే ఫిక్స్ డ్ ఛార్జీలు రూ.10 నుంచి ఏకంగా రూ.50 పెంచాలని ప్రతిపాదన చేశారని మండిపడ్డారు. ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అన్నారు. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సామాన్యుల గృహాలకు సంబంధించి భారీగా విద్యుత్ బిల్లుల భారం పడనుందన్నారు. పరిశ్రమలన్నింటినీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చాలా అసంబద్ధమైన, సిల్లీ ఆలోచన అన్నారు. ఇది పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమన్నారు. దేశంలో ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి పిచ్చి ఆలోచన చేస్తున్నారని ధ్వజమెత్తారు. పరిశ్రమలన్నింటికీ ఒకే టారిఫ్ చేసే విధంగా చేయటమంటే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని హెచ్చరించారు.

ఇప్పటికే రాష్ట్రంలో పారిశ్రామిక రంగం మందగమనంలో ఉందని, ఫాక్స్‌కాన్ సంస్థ కూడా కంపెనీ విస్తరణకు సంబంధించి ఏమీ చెప్పటం లేదన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రా అంటున్నారని... కానీ మన తెలంగాణ పేరు చెప్పటం లేదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేన్స్ సహా కొన్ని పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టాలన్న అంశానికి సంబంధించి కూడా ఈ ప్రభుత్వం ఏమీ చెప్పటం లేదన్నారు.

విద్యుత్ సరఫరా విషయంలో ఇప్పటికే ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా డిస్కంలు ఛార్జీలు పెంచాలని ప్రతిపాదన చేశాయని గుర్తు చేశారు. ట్రూ అప్ ఛార్జీలు రూ.12 వందల కోట్లు కావాలంటే తామే భరిస్తామని అప్పుడు కేసీఆర్ చెప్పి... ప్రజల మీద భారం పడకుండా చేశారన్నారు. విద్యుత్‌ను తాము కేవలం వ్యాపార వస్తువుగా చూడలేదని, అది సామాన్యుడి జీవితంలో దైనందిన అవసరంగా భావించినట్లు చెప్పారు. అందుకే తాము రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించామని, 24 గంటల కరెంట్ ఇచ్చామన్నారు.

నాయి బ్రహ్మణులు, రజకులకు ఉచిత కరెంట్ ఇచ్చామని, దళితులకు ఉచిత కరెంట్ ఇచ్చే ప్రయత్నం చేశామన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాడు 7 వేల మెగావాట్ల సామర్థ్యం ఉంటే దానిని 24 వేల మెగావాట్లకు తీసుకువెళ్లామన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్ర అభివృద్ధి అంశంతో ముడిపడి ఉందన్నారు. సిరిసిల్లలో పవర్ లూమ్ పరిశ్రమ, కాటేదాన్‌లో పరిశ్రమలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చామన్నారు. తాజా ప్రతిపాదనలతో వారికి సబ్సిడీ లేకుండా పోతుందని వాపోయారు.

అడ్డగోలుగా ఛార్జీలు పెంచుతామంటే అంగీకరించవద్దని ఈఆర్సీ ఛైర్మన్‌ను కోరినట్లు చెప్పారు. ఈ నెల 23న పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొనాలని ఈఆర్సీ ఛైర్మన్ కోరారని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ముందే ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు. ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ 23న హియరింగ్స్‌లో తమ వాదనలు వినిపిస్తామన్నారు. అశోక్ నగర్ వెళ్లకుండా తనను అడ్డుకుంటే.. పిల్లలే తెలంగాణ భవన్‌కు వచ్చి తనను కలిశారని వెల్లడించారు.

వారు కోరితేనే కేసు వేశాం

విద్యార్థులు కోరడంతోనే తామే కపిల్ సిబాల్ లాంటి లాయర్‌ను పెట్టి సుప్రీంకోర్టులో కేసు వేశామన్నారు. శుక్రవారమే విచారణ జరుగుతుందని భావించామని, కానీ సోమవారం విచారణకు తీసుకున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తాము లేవనెత్తిన ఏ అంశాన్ని వ్యతిరేకించలేదన్నారు. జీవో 29పై తీర్పు వచ్చే వరకు ఫలితాలు ఇవ్వవద్దని తెలిపిందని, విచారణ కూడా వేగంగా జరపాలని కోరిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లకు అనుగుణంగా తాము జీవో నంబర్ 552ను తీసుకువచ్చామన్నారు. ఓపెన్ కోటాలో కూడా మెరిట్ ప్రకారం అందరికీ అవకాశం కల్పించామన్నారు.

జీవో 29 ఓపెన్ కోటాను కూడా రిజర్వ్ చేసేలా ఉంది

జీవో 29 అనేది ఓపెన్ కోటాను కూడా రిజర్వ్ చేసేలా ఉందన్నారు. ఫిబ్రవరి నుంచే తాము ఇది అన్యాయమైన జీవో అని చెబుతూ వస్తున్నామన్నారు. గ్రూప్-1కు మెయిన్స్ పరీక్ష రాసే పిల్లలకు ప్రశాంతమైన వాతావరణం లేకుండా చేశారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం వాళ్లను బతకనివ్వకుండా ఎగ్జామ్‌కు వారం రోజుల ముందు ఇబ్బందులు పెట్టిందని ఆరోపించారు. కోర్టు కేసు తేలేదాక తాము విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పటం తప్పా? అని నిలదీశారు. స్థానికులకు 95 శాతం రిజర్వేషన్లను కేసీఆర్ తెచ్చారని, కానీ దాంట్లో నాన్ లోకల్స్ వచ్చేలా కుట్రలు చేస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారన్నారు. నాడు రాహుల్ గాంధీ అశోక్ నగర్ వస్తే సెక్యూరిటీ కల్పించామని, కానీ ఇప్పుడు మాత్రం తమను అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.

తెలుగు అకాడమీ ప్రామాణికం కాదని చెబితే ఎలా అని నిలదీశారు. ఈ అన్ని అంశాలు తేలే వరకు ఎగ్జామ్స్ రీ-షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తన చర్య ద్వారా బలహీన వర్గాలపై ఉన్న వ్యతిరేకతను చాటుకున్నారన్నారు. జీవో 29 ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను ఎత్తివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణేతరులకు కూడా ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయోజనాలు కల్పించే కుట్ర చేస్తోందన్నారు. పరీక్షల విషయంలో ప్రభుత్వం మూర[illegible]ంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో 29 విషయంలో న్యాయవాదిని పెట్టి విద్యార్థుల తరఫున కొట్లాడుతామన్నారు. ప్రభుత్వం బేషజాలకు పోవద్దని, ప్రజాస్వామ్యంలో ఎక్కడ తగ్గాలో... ఎక్కడ నెగ్గాలో తెలిసి ఉండాలన్నారు.

తాను జర్నలిస్ట్‌లను అవమానించానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు పెద్ద ఎత్తున రాజకీయ అవకాశాలు కల్పించిందే బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో యాజమాన్యాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ... జర్నలిస్ట్‌లు తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. అందుకే వారంటే బీఆర్ఎస్‌కు గౌరవమన్నారు.

మూసీ పేరుతో ఇంత జరుగుతుంటే ప్రశ్నించవద్దా?

తమ కళ్ల ముందే మూసీ పేరుతో ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే ప్రశ్నించవద్దా? అని నిలదీశారు. మూసీ విషయంలో తమకంటే ఎక్కువ పోరాడాల్సిన బాధ్యత మీడియాదే అన్నారు. వానాకాలం రైతు భరోసాకు పైసలు లేవు కానీ మూసీలో రూ.లక్షా 50 వేల కోట్లు పోయటానికి డబ్బులున్నాయా? అని మండిపడ్డారు. అటుపై దామగుండంలో, ఇటు కింద అదానీ సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులిచ్చి మూసీని చంపుతున్నారని, పైగా మూసీ పునరుజ్జీవనం అంటే నమ్మేది ఎలా? అన్నారు. ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే నేను మాట్లాడవద్దా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతుంటే జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మూసీ లూటీని కవర్ చేసేందుకు ప్రభుత్వం ఎన్నో తంటాలు పడుతోందన్నారు. మూసీ విషయంలో ఎలాంటి లూటీ జరిగిన తాము పోరాటం చేస్తామన్నారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 22 అక్టోబర్ - 2024

## బీఆర్ఎస్ నేతలు విద్యార్థులను రెచ్చగొట్టారు...
# మంత్రి జూపల్లి ధ్వజం



**శాసనసభ / నిజామాబాద్:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణపై చేసిన అప్పులకు నెలకు రూ. 6వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.వడ్డీలు ఎంత భారం అయినప్పటికీ తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని స్పష్టం చేశారు. నూడ ఛైర్మన్ కేశ వేణు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఇవాళ(సోమవారం) జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ...గ్రూప్-1 పరీక్షల విషయంలో బీఆర్ఎస్ నేతలు విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేశారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని చెప్పారు. నిజామాబాద్ జిల్లాపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక మక్కువ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు."జిల్లాకు అత్యధికంగా కేటాయించిన నామినేటెడ్ పోస్టులే ఇందుకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు , సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విష ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవాలి. గడిచిన పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధ్వానంగా మార్చింది. కేసీఆర్ హయాంలో ఏ ఒక్క హామీ అమలు కాలేదు. కేసీఆర్ ఒక నియంతలా రాష్ట్రాన్ని పరిపాలించాడు కాబట్టే ప్రజలు సరైన బుద్ధి చెప్పారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీను గెలిపించాలి" అని మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు.

# క్యాబ్‌లో రొమాన్స్ చేయకండి.. డ్రైవర్ వార్నింగ్




**శాసనసభ /హైదరాబాద్ :** క్యాబ్‌లో ఎక్కే జంటలతో ఎంత విసుగు పోయాడో..ఏంటో తెలియదు గానీ.. ఓ క్యాబ్ డ్రైవర్ సంచలన నిర్ణయమే తీసుకున్నాడు. తన క్యాబ్‌లో శృంగారానికి చోటు లేదంటూ వార్నింగ్ బోర్డు ఏర్పాటు చేశాడు.ఇందుకు సంబంధించిన హెచ్చరిక బోర్డు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.హైదరాబాద్‌కు చెందిన ఓ క్యాబ్ డ్రైవర్.. వార్నింగ్ అంటూ కారులో తన సీటు వెనుక బోర్డు పెట్టాడు. క్యాబ్‌లో నో రొమాన్స్ అంటూ రాసిపెట్టాడు. ఏదైనా ప్రైవేటు స్థలంలోనైనా.. లేదంటే ఓయో హోటల్స్‌లోనైనా రొమాన్స్ చేసుకోవాలంటూ సూచించాడు. తన కారులో మాత్రం దూరం పాటించాలని హెచ్చరించాడు. ముఖ్యంగా జంటలను ఉద్దేశించి ఈ బోర్డు ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.క్యాబ్ డ్రైవర్ ప్రయాణికులకు వార్నింగ్ ఇచ్చిన బోర్డు ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ప్రయాణికులు ప్రశాంతంగా ఉండాలని.. ఒకరికొకరు దూరం పాటించాలని సలహా ఇచ్చాడు. ప్రత్యేకంగా జంటలను ఉద్దేశించి ఈ సందేశం ఉంచాడు. తన క్యాబ్‌లో శృంగారానికి చోటు లేదన్నాడు. వెంకటేష్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేయగా.ప్రస్తుతం వైరల్‌గా మారింది.ఈ పోస్టుపై నెటిజన్లు రకరకాలు కామెంట్లు చేస్తున్నారు. ప్రయాణికులకు నైతికంగా, అవసరమైన సందేశం అని తెలిపాడు. మరొకరు.. ఇలాంటి బోర్డులు బెంగళూరు, ఢిల్లీలో చూశానని.. హైదరాబాద్‌లో కూడా ఇంత త్వరగా రావడం ఊహించలేదన్నారు.ఇది ఉంటే గత వారమే బెంగళూరు క్యాబ్ డ్రైవర్ కూడా ఇదే రకమైన బోర్డు పెట్టడంతో వైరల్ అయింది.

# ప్రధానమంత్రి ఆదేశాల ఆధారంగా మేం లక్ష్యాలు నిర్దేశిస్తాం



**శాసనసభ /హైదరాబాద్ :** ఢిల్లీలోని స్కోప్ కాంప్లెక్స్ ఆవరణలో MDO లతో జరిగిన వర్క్‌షాప్ లో పాల్గొని .స్టార్ రేటింగ్స్ అందజేశారు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి గారి ఆదేశాల ఆధారంగా మేం లక్ష్యాలు నిర్దేశిస్తామని, మీరు వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేస్తారన్నారు. ఇది మొదటి ప్రయత్నం.. రానున్న రోజుల్లో రెండ్రోజులపాటు ఇలాంటి సమన్వయ సమావేశాలు నిర్వహించుకుందామని, మీరు లేవనెత్తుతున్న సమస్యలు.. అందరు ఎదుర్కొంటున్న సమస్యలు.. రానున్న రోజుల్లో.. దేశంలో ఎదురయ్యే పవర్ డిమాండ్ కు అనుగుణంగా ఉత్పత్తి జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బొగ్గు లేకుండా విద్యుదుత్పత్తి సాధ్యం కాదని, బొగ్గు ఉత్పత్తిని పెంచేదిశగా మరింత కృషి జరగాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికుల సంక్షేమం, గనులకోసం భూములు వదిలి వెళ్తున్న వారందరి సంక్షేమం గురించి ఆలోచించాలని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అంతేకాకుండా. 'మైనింగ్ పూర్తయిన గనులను మూసి వేయడాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలి. ప్రపంచంలో ఆదర్శవంతమైన విధానాలతో మైనింగ్, ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ పై దృష్టిపెట్టాలి. భాగస్వామ్య పక్షాలన్నీ దీనిపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలి. ఇందుకోసం పూర్తి అంకితభావంతో పనిచేద్దాం. కోలిండియా ఏర్పాటై 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భమిది. వచ్చే ఏడాది స్వర్ణోత్సవాలు జరుపుకోనున్నాం. ఈ 50 ఏళ్లలో కృషిచేసిన వారందరినీ గుర్తుచేసుకుంటూ ఏడాదిపాటు ఉత్సవాలు జరుపుకుందాం. గతేడాదితో పోలిస్తే.. మీ అందరి శ్రమతో బొగ్గు ఉత్పత్తి పెరిగింది. మోదీ ఆలోచనకు అనుగుణంగా.. వీలైనంతగా బొగ్గు దిగుమతులు తగ్గించుకుంటూ.. దేశీయంగా ఉత్పత్తిపై దృష్టి సారించాలి. ఒక్కరోజు ఉత్పత్తి ఆగినా.. తర్వాతి రోజు పేపర్లలో హెడ్ లైన్స్ వస్తాయి. అంటే సమాజం మనల్ని అంత నిశితంగా గమనిస్తోంది. భవిష్యత్ అవసరాలకోసం ఇవాల్టినుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలి.

## ఆ ఒక్క నిర్ణయం ప్రజల ఆర్థిక స్థితిని ఇబ్బందుల్లో పడేస్తుంది..
# విద్యుత్ బిల్లుల పెంపు ఆలోచనపై కేటీఆర్ సీరియస్




**శాసనసభ / హైదరాబాద్ :** ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు తమకు సమాచారం అందిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్ గారిని కలిసి కోరామని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ. 300 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ ఛార్జీలను10 రూపాయల నుంచి ఏకంగా రూ. 50 పెంచాలని ప్రతిపాదన చేశారని అన్నారు. ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అని.. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితిని ఇబ్బందుల్లోకి నెడుతుందని వ్యాఖ్యానించారు. సామాన్యుల గృహాలకు సంబంధించి బలంగా, భారీగా విద్యుత్ బిల్లుల భారం పడుతుందని అన్నారు. పరిశ్రమలన్నింటినీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఇది చాలా అసంబద్ధమైన, సిల్లీ ఆలోచన. పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమని పేర్కొన్నారు. దేశంలో ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి పిచ్చి ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలన్నింటికీ ఒకే టారిఫ్ చేసే విధంగా చేయడమంటే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పారిశ్రామిక రంగం మందగమనంలో ఉందని తెలిపారు. ఫాక్స్ కాన్ సంస్థ కూడా తమ విస్తరణకు సంబంధించి ఏమీ చెప్పటం లేదన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రా అంటున్నారు.. కానీ మన తెలంగాణ పేరు చెప్పటం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేన్స్ సహా కొన్ని పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయని తెలిపారు. ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు.వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై కూడా ఈ ప్రభుత్వం ఏమీ మాట్లాడటం లేదని కేటీఆర్ అన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ఇప్పటికే ప్రజలు విసిగిపోయి ఉన్నారని అన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా డిస్కమ్‌లు ఛార్జీలు ప్రతిపాదించాయని తెలిపారు. ట్రూ అప్ ఛార్జీలు 12 వందల కోట్లు కావాలంటే అప్పుడు కేసీఆర్.. తామే భరిస్తామని చెప్పి ప్రజల మీద ఆ భారం పడనీయలేదని అన్నారు. విద్యుత్‌ను తాము కేవలం వ్యాపార వస్తువుగా చూడలేదని.. అది సామాన్యుడి జీవితంలో దైనందిక అవసరమని భావించామని తెలిపారు. అందుకే రాష్ట్రంలోని రైతులకు ఉచిత విద్యుత్ అందించామని.. 24 గంటల కరెంటు ఇచ్చామని పేర్కొన్నారు. నాయి బ్రహ్మణులు, రజకులకు ఫ్రీ కరెంట్, దళితులకు ఉచిత కరెంట్ ఇచ్చే ప్రయత్నం చేశామన్నారు.రాష్ట్రం ఏర్పడిన నాడు 7 వేల మెగావాట్ల సామర్థ్యం ఉంటే దాన్ని 24 వేల మెగావాట్లకు తీసుకెళ్లామని తెలిపారు. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్ర అభివృద్ధి అంశంతో ముడిపడి ఉన్నదని అన్నారు. సిరిసిల్లలో పవర్ లూమ్ పరిశ్రమ, కాటేదాన్‌లో పరిశ్రమలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చామని.. ఈ ప్రతిపాదనలతో వారికి సబ్సిడీ లేకుండా పోతుందని తెలిపారు. అడ్డగోలుగా ఛార్జీలు పెంచుతామంటే అంగీకరించవద్దని ఈఆర్సీ ఛైర్మన్ ను కోరామని పేర్కొన్నారు. ఈ నెల 23న పబ్లిక్ హియరింగ్ లో పాల్గొనాలని ఈఆర్సీ ఛైర్మన్ కోరారని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ముందే ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ 23న హియరింగ్స్ లో మా వాదనలు వినిపిస్తామని చెప్పారు.

# ప్రశాంతంగా గ్రూప్-1 మెయిన్స్



- **తొలి రోజు ఇంగ్లిష్ క్వాలిఫై పరీక్ష.. 72% మంది హాజరు**
- **నేటి నుంచి సబ్జెక్టులవారీ పరీక్షలు.. కేంద్రాల వద్ద బందోబస్తు**
- **ఆలస్యంగా వచ్చిన పలువురు అభ్యర్థులు వెనక్కి!**
- **మహిళా విశ్వవిద్యాలయం వద్ద కన్నీరు పెట్టిన ఓ అభ్యర్థి**
- **గోడ దూకి వెళ్లేందుకు ఓ అభ్యర్థి యత్నం.. పట్టుకున్న అధికార్లు**

**శాసనసభ /హైదరాబాద్ :** రాష్ట్రంలో గ్రూపు-1 మెయిన్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. తొలి రోజు (సోమవారం) ఇంగ్లిష్ క్వాలిఫై పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మంగళవారం నుంచి సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షల కోసం హెచ్ఎండీఏ పరిధిలో మొత్తం 46 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వీటిని నిర్వహిస్తున్నారు. పరీక్ష మొదలు కావడానికి 30 నిమిషాల ముందు వరకూ వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఆ తర్వాత వచ్చినవారిని అనుమతించలేదు. 27వ తేదీ వరకూ జరగనున్న మెయిన్స్‌కు.. 31,383 మంది అభ్యర్థులు అర్హులైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాల మేరకు క్రీడల కోటాలో మరో 20 మందిని ఎంపిక చేశారు. వీరిని కూడా పరీక్షలకు అనుమతించారు. కానీ, తొలిరోజు 22,750 మంది మాత్రమే (72.4 శాతం) పరీక్షకు హాజరయ్యారు.

ఈ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ ఇటీవల పలువురు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఆందోళనకు దిగిన నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు విభాగం అధికారులు ప్రణాళికా బద్ధంగా ముందుకుసాగారు. ఉదయం 7 గంటల నుంచే కేంద్రాల వద్ద పోలీసులు భారీగా మోహరించి నిర్వహణను పర్యవేక్షించారు. పరీక్ష వాయిదా, జీవో 29 రద్దు కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై తీర్పు కోసం పలువురు అభ్యర్థులు మధ్యాహ్నం 12గంటల వరకు వేచిచూసినా నిరాశే ఎదురైంది. వాయిదాకు సుప్రీంకోర్టు తిరస్కరించడంతో వారంతా ఉరుకులు, పరుగులతో కేంద్రాలకు చేరుకున్నారు. అయితే 1..30గంటలకు గేట్లను మూసివేయడంతో పలువురు నిరాశగా వెనుదిరిగారు. కోఠి మహిళా యూనివర్సిటీలోని పరీక్షా కేంద్రం గేటు మూసిన తర్వాత వచ్చిన ఉమాశ్రీలేఖ అనే అభ్యర్థిని లోపలికి అనుమతించకపోవడంతో భోరున విలపించింది. ట్రాఫిక్ రద్దీ వల్ల ఆలస్యం అయిందని.. పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఎంతగా ప్రాధేయపడినా పోలీసులు ఆమెను లోపలికి పంపలేదు.

దీంతో ఆమె అరగంటపాటు అక్కడే కూర్చుని విలపించింది. మరోవైపు.. సికింద్రాబాద్ సర్దార్‌పటేల్ రోడ్డులోని ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కళాశాలలో పరీక్ష రాయాల్సిన మాథ్యూస్ అనే అభ్యర్థి (ఓల్డ్‌బోయిన్‌పల్లి) 1.32 నిమిషాలకు సెంటర్ వద్దకు చేరుకున్నారు. పోలీసులు అప్పటికే గేట్లు మూసేసి, లోపలికి అనుమతించక పోవడంతో మాథ్యూస్ కాలేజీ గోడ దూకి కేంద్రంలోకి ప్రవేశించాలని ప్రయత్నించాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని.. సాయంత్రం 5గంటల తర్వాత వదిలిపెట్టారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకోకుండా పోలీసులు 163 సెక్షన్ అమలు చేశారు. కేంద్రాల్లోకి అభ్యర్థులు వెళ్లకుండా రాజకీయ పార్టీల నాయకులు అడ్డుకుంటారనే అనుమానంతో గట్టి బందోబస్తు నిర్వహించారు. కాగా.. హైదరాబాద్‌లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయం వద్ద హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మేడ్చల్ జిల్లాలోని పలు సెంటర్లను అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా. విజయేందర్‌రెడ్డి పర్యవేక్షించారు. అలాగే రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ, భాస్కర్‌నగర్‌లోని జోగిన్‌పల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెంటర్లను కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ పరిశీలించారు. అభ్యర్థులకు పలుచోట్ల పోలీసులు, అధికారులు 'ఆల్ ది బెస్ట్' ప్లకార్డులతో స్వాగతం పలికారు.

### కేటీఅర్ ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు

బీఆర్ఎస్ నేత కేటీఆర్.. అశోక్ నగర్‌కు వెళ్లి ఆందోళన చేసే అవకాశాలు ఉన్నాయంటూ నిఘా వర్గాల సమాచారం ఉండడంతో ఆయన నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తాను అశోక్‌నగర్ వెళ్లబోనని కేటీఆర్ పలుమార్లు పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ సాయంత్రం వరకు బందోబస్తును కొనసాగించారు.

### హాజరు శాతం ఇలా..

| జిల్లా | అభ్యర్థులు | హాజరైనవారు | శాతం | సెంటర్లు |
|---|---|---|---|---|
| హైదరాబాద్ | 5,613 | 4,896 | 87.23 | 08 |
| మేడ్చల్ | 17,779 | 12,000 | 67.49 | 27 |
| రంగారెడ్డి | 8,011 | 5,854 | 73.07 | 11 |

## వారం మొదటిరోజే ఇలా జరిగిందా.. ఎన్ని లక్షల కోట్లు నష్టపోయారంటే




**శాసనసభ /హైదరాబాద్ :** దేశీయ స్టాక్ మార్కెట్లు వారం మొదటిరోజైన సోమవారం (అక్టోబర్ 21న) భారీ నష్టాలతో ముగిశాయి. క్యూ2 ఎర్నింగ్స్ సీజన్‌లో ఇన్వెస్టర్లు అధిక స్థాయిలో లాభాలను బుక్ చేసుకోవడంతో సోమవారం భారత స్టాక్ మార్కెట్లు ఒత్తిడికి లోనయ్యా యి.ఈ క్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్ ధరలో దాదాపు 3 శాతం పెరుగుదల ఉన్నప్పటికీ, బెంచ్‌మార్క్ సూచీలైన బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ సూచీలు ప్రతికూలంగా ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 73.48 పాయింట్లు క్షీణించి 81,151.27 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 కూడా 73 పాయింట్ల నష్టాలతో 24,781 వద్ద ప్రతికూల జోన్‌లో ముగిసింది. **టాప్ 5 స్టాక్స్** మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 131 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 971 పాయింట్లు తగ్గింది. సెక్టార్లలో నిఫ్టీ మీడియా ఇండెక్స్ 2.8 శాతం, నిఫ్టీ రియాల్టీ 1.7 శాతం, నిఫ్టీ ఐటీ 1.5 శాతం, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ 1.3 శాతం చొప్పున క్షీణించాయి. దీంతో మదుపర్లు దాదాపు 3 లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. ఈ క్రమంలో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, కోటక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, BPCL,ఇండస్‌ఇండ్ బ్యాంక్ కంపెనీల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉండగా, బజాజ్ ఆటో,HDFC బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, M&M, ఐషర్ మోటార్స్ సంస్థల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉన్నాయి.కారణమిదేనా ఈ నేపథ్యంలోనే అల్ట్రాటెక్ సిమెంట్ క్యూ2 లాభం 36% తగ్గి రూ.820 కోట్లకు పడిపోయింది. బిట్‌కాయిన్ $69K పైన ఎగబాకి, 3 నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు Q2 ఆదాయాల తర్వాత 6% పడిపోయాయి. RBI సహ యూనిట్‌పై ఆంక్షలను ఎత్తివేయడంతో JM ఫిన్ షేర్లు 5% పెరిగాయి. క్యూ2 షో తర్వాత టెక్ మహీంద్రా షేర్లు 3% పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న మిశ్రమ సూచనల ప్రభావంతో మార్కెట్లు తిరోగమనం దిశగా వెళ్లాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రభావం ప్రధానంగా IT స్టాక్‌లలో కనిపించింది. దీంతోపాటు ఊహించిన దాని కంటే బలహీనమైన త్రైమాసిక ఆదాయాలు రావడం కూడా మార్కెట్‌పై ప్రభావం చూపించాయి.రియల్ ఎస్టేట్ ధమాల్ NSE స్టైడ్ రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ PropEquity నివేదిక ప్రకారం భారతదేశంలోని టాప్ ముప్పై టైర్ II నగరాల్లో హౌసింగ్ అమ్మకాలు 2024 జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో 13 శాతం పడిపోయాయి. కొత్త లాంచ్‌లు 34 శాతం తగ్గాయని ప్రకటించారు. ఈ క్రమంలోనే హౌసింగ్ అమ్మకాలు 2024 క్యూ3లో 41,871 యూనిట్లకు పడిపోయాయి. గత ఏడాది ఇదే కాలంలో 47,985 యూనిట్లు ఉండగా, లాంచ్‌లు 2024 జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో 28,980 యూనిట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే కాలంలో 43,748 యూనిట్లు నమోదయ్యాయి.

# మూసీ ప్రాజెక్టు రెండు దశల్లో!



**శాసనసభ /హైదరాబాద్ :** మూసీ నది ప్రక్షాళన, పునరుజ్జీవ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం రెండు దశల్లో ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉంది. మొదటి దశలో మూసీ ప్రవహిస్తున్న ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తారు. అంటే దీని పరిధిలో ప్రస్తుతం నదీగర్భం.. మూసీకి అటూ ఇటూ ఉన్న ప్రాంతం (కట్టలు) మాత్రమే వస్తాయి. రెండో దశలో మూసీ నదికి అటూ ఇటూ 50 మీటర్ల పరిధిలోని బఫర్‌జోన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారు. అయితే డీపీఆర్‌ను మాత్రం ఒకే ప్రాజెక్టు కింద రూపొందిస్తారు. పనులు నిరంతరాయంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగేందుకే ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తిచేయాలని సర్కారు ఆలోచిస్తున్నట్లు సమాచారం. అందునా.. మొదటి దశ పనులు మొదలుపెట్టిన కొద్దిరోజులకే రెండోదశకు అవసరమైన కార్యాచరణ మొదలు పెడతారని సమాచారం.మూసీ నది గర్భంలో కొన్ని ఇళ్లే ఉండటం, బఫర్‌జోన్ పరిధికొచ్చేసరికి ఎక్కువ ఇళ్లు ఉండటమూ రెండు దశల్లో ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రధాన కారణం అన్న భావన వ్యక్తమవుతోంది. మూసీ నది గర్భంలో ప్రభుత్వం గుర్తించిన దాని ప్రకారం 1600 ఇళ్లు ఉన్నాయి. ఈ కుటుంబాల్లో చాలామందిని ఇప్పటికే ఖాళీ చేయించి అక్కడి నుంచి తరలించారు. ఫలితంగా ప్రాజెక్టు తొలి దశను త్వరితగతిన ప్రారంభించుకునేందుకు వీలు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. బఫర్‌జోన్‌తో కలుపుకొంటే సుమారు 13వేల మంది వరకు ఇళ్లను కోల్పోతున్నారని అంచనా. ప్రస్తుతం సియోల్ పర్యటనలో ఉన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి .సోమవారం ఇక్కడి చంగ్ ఏ చంగ్ ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం మంత్రులు, ఉన్నతాధికారుల మధ్య చర్చ జరిగింది.దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితో కూడా చర్చించారని సమాచారం. కాగా ఈ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఏడాదిన్నర సమయం పడుతుందని... మొత్తం ప్రాజెక్టును ఆరేళ్లలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో ప్రస్తుతం మూసీకి అటూ ఇటూ రిటెయినింగ్ వాల్ నిర్మించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. వాల్ మధ్యలో ఉన్న మూసీ నదిని శుద్ధి చేసి.. అటూ ఇటూ కట్టలను సుందరీకరణ చేయాలని భావిస్తోంది. ఇక బఫర్‌జోన్‌లో మూసీ నది వెంబడి 55 కిలోమీటర్ల మేర రెండు వైపులా విశాలమైన రహదారిని నిర్మిస్తారు. అటూ ఇటూ రహదారుల ప్రక్కన ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు. చంగ్ ఏ చంగ్ నదిని సందర్శించేందుకు వచ్చిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, డైరక్టర్ పి.గౌతమి, మూసీ నది అభివృద్ధి కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ తదితరులు దీనిపై చర్చించారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కూడా ఈ అంశంపై వారితో చర్చించారు.ఇళ్ల స్థలాలకు 600-800ల ఎకరాలు అవసరం: పొంగులేటి మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు కింద ఇళ్లు కోల్పోయే బాధితులకు పరిహారం విషయంలో కూడా ప్రభుత్వం ఇప్పటికే ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు కింద ఇళ్లు కోల్పోతున్నవారిలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
మంగళవారం 22 అక్టోబర్ - 2024

## ఏపీ హైకోర్టులో అల్లు అర్జున్ పిటిషన్



అమరావతి: ఏపీ హైకోర్టులో సినీనటుడు అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల సమయంలో నంద్యాలలో తనపై నమోదైన కేసును క్వాష్ చేయాలని ఆయన కోరారు. సెక్షన్ 144, పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉండగా అనుమతి లేకుండా జనసమీకరణ చేపట్టారంటూ అల్లు అర్జున్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై విచారణ జరగనుంది.

## పండక్కి దర్శన్‌కి శుభవార్త?



దర్శన్ కి శుభవార్త. అవును, దర్శన్ ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు బెయిల్ పిటిషన్‌ను త్వరగా విచారించడానికి అంగీకారం తెలిపింది. బళ్లారి జైలులో దర్శన్ వెన్ను నొప్పితో బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల న్యాయవాది పరామర్శకు వచ్చినప్పుడు దర్శన్ విజిటర్ రూమ్‌కు వచ్చి తాను వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్నట్టు తేలింది. బళ్లారి జైలులో ఉన్న దర్శన్ వెన్నునొప్పితో రోజూ నరకం అనుభవిస్తున్నాడు. అయితే త్వరగా బెయిల్ వచ్చేలా దర్శన్ వెన్నుపోటు డ్రామా చేస్తున్నాడనే అనుమానాన్ని కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. అయితే వెన్నునొప్పి దర్శన్ ను పీడిస్తున్నది అబద్ధం కాదని తెలుస్తోంది. శనివారం దర్శన్ తరపు న్యాయవాది రామ్ సింగ్ బళ్లారి జైలుకు వెళ్లి బెయిల్‌పై చర్చించారు. దర్శన్ తన సెల్ నుంచి సందర్శకుల గదికి వెళ్ళినప్పుడు, అతను దర్శన్ పై జాలి పడకుండా ఉండలేకపోయాడు. దర్శన్ సెల్ నుంచి సందర్శకుల గదికి కేవలం 80 మీటర్ల దూరం ఉంది. దర్శన్ అంత దగ్గరగా నడవడానికి ఇబ్బంది పడుతున్నాడు. వాస్తవానికి, దర్శన్‌కు వెన్నునొప్పి రావడంతో, జైలు వైద్యుడు అతన్ని తనిఖీ చేసి, బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రిలో స్కాన్ చేయించి, అవసరమైతే శస్త్రచికిత్స చేయమని సూచించారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు దర్శన్ సిద్ధంగా లేడు. బెంగుళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని దర్శన్ పట్టుబట్టాడు. దీంతో బెయిల్ వచ్చిన తర్వాతే చికిత్స చేస్తామని చెప్పారు. ఇటీవల దర్శన్‌కు ఎల్1, ఎల్5లో వాపు రావడంతో వైద్యుల సలహా మేరకు మెడికల్ బెడ్, దిండు, కుర్చీ ఇచ్చారు.
దర్శన్ పరీక్షలు చేసిన న్యూరో, ఆర్థోపెడిస్ట్ వైద్యులు స్కానింగ్ చేయాలని, సర్జరీ ఆలస్యమైతే కనీసం ఫిజియోథెరపీ చేయించుకోవాలని సూచించారు. దీంతో శుక్రవారం సాయంత్రం దర్శన్‌కు విమ్స్ ఆస్పత్రి వైద్యులు ఫిజియోథెరపీ చేశారు. ఫిజియోథెరపీ చేసినా దర్శన్ వెన్నునొప్పి తగ్గలేదు. ఇప్పటికే హైకోర్టు కూడా దర్శన్ ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని త్వరితగతిన విచారణకు ఓకే చెప్పింది. దర్శన్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దరఖాస్తు విచారణను త్వరగా చేపట్టాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను మన్నించిన కోర్టు, త్వరితగతిన విచారణ చేస్తామని చెప్పింది. దర్శన్ కోసం వాదించడానికి ది బెస్ట్ లాయర్లు సిద్ధంగా ఉన్నారు. సో దర్శన్‌కి వీలైనంత త్వరగా బెయిల్ వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. సో దీపావళి నాటికి తానూ బయటకు వస్తానని దర్శన్ నమ్ముతున్నాడు.



## 'ది రాజాసాబ్' లేటెస్ట్ అప్‌డేట్.. పోస్టర్ అదిరింది



ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' . మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లు. చిత్ర బృందం తాజాగా ఓ అప్‌డేట్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 23న రాయల్ ట్రీట్ (టీజర్/ట్రైలర్ రిలీజ్) ఇవ్వనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. గళ్ల చొక్కా, కళ్లద్దాలు పెట్టుకుని స్టైల్‌గా నడుస్తూ కనిపించారు ప్రభాస్. హారర్, కామెడీ నేపథ్యంతో ఈ సినిమా రూపొందుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్టు అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతోకాలంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే.. ప్రభాస్ పుట్టినరోజు నుంచి వరుస అప్‌డేట్స్ ఉంటాయని నిర్మాత ఎస్‌కేఎన్ తెలిపారు. అక్టోబరు 23 నుంచి సినిమా విడుదల వరకు ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. సమయాన్ని వృథా చేయకుండా పండగ రోజూ దర్శకుడు సినిమా కోసం కష్టపడుతున్నారన్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ఏచ్చే ఏడాది ఏప్రిల్ 10న విడుదల కానుంది.

## నాని క్లాసికల్ సినిమా సీక్వెల్‌కు ప్లాన్..
## క్రేజీ వార్త వివరాలివే..!



న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ స్టార్ యాక్టర్ ఖాతాలో దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల సినిమాతోపాటు శైలేష్ కొలను హిట్ 3 సినిమాలున్నాయి. కాగా ఇప్పుడు నాని మరో సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. 13 ఏండ్ల క్రితం వచ్చిన క్లాసికల్ సినిమా పిల్ల జమిందార్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్ రాబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. జీ అశోక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సీక్వెల్ కోసం కథా చర్చలు కొనసాగుతున్నాయని నిర్మాత డీఎస్ రావు ఓ ఈవెంట్‌లో చెప్పారు. దీంతో పిల్ల జమిందార్ 2 ఎలా ఉండబోతుందోనంటూ.. అంటూ నాని అభిమానులు ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు. అయితే సీక్వెల్ తెరకెక్కిస్తే ఎవరు డైరెక్ట్ చేస్తారు..? నాని ప్రస్తుతం NaniOdela 2, HIT 3, వివేక్ ఆత్రేయ సినిమాల కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉన్న నేపథ్యంలో మరి పిల్ల జమిందార్ సీక్వెల్ ప్రొడక్షన్ పనులు ఎప్పుడు మొదలవుతాయి..? మరి నాని తన పాత్రను మళ్లీ రీప్లేస్ చేస్తాడా.. లేదంటే.. వేరే యాక్టర్ ఎవరైనా కనిపిస్తాడా..? అనేది తెలియాల్సి ఉంది. ఈ క్రేజీ సీక్వెల్‌పై పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ వస్తుందేమో చూడాలి మరి.


## అప్పుడే ఓటీటీలోకి రజనీకాంత్ వేట్టయన్..
## సూపర్ హిట్ సినిమా స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన తాజా చిత్రం వేట్టయన్. జై భీమ్ తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న టీజే జ్ఞానవేల్ ఈ యాక్షన్ థ్రిల్లర్ ను తెరకెక్కించారు. దసరా కానుకగా ఈనెల 10న విడుదలైన వేట్టయన్ సూపర్ హిట్ గా నిలిచింది. తమిళ్ తో పాటు తెలుగులోనూ భారీ వసూళు దక్కించుకుంది. రిలీజైన రోజు నుంచి ఇప్పటి వరకు రూ.134 కోట్ల కలెక్షన్లు రాబట్టింని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. అంచనాలకు మించి భారీ వసూళ్లు రావడంతో తాజాగా సక్సెస్ సెలబ్రేషన్స్ కూడా గట్టిగా నిర్వహించింది వేట్టయన్ బృందం. అందరికీ బిర్యానీలు వడ్డించారు. ఇదిలా ఉంటే వేట్టయన్ మూవీ ఓటీటీ విడుదలపై సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ అతి త్వరలోనే డిజిటల్ స్ట్రీమింగ్ కు రానుందని నెట్టింట ప్రచారం జరుగుతోంది. వేట్టయన్ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ రైట్స్ అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. ఇందుకోసం వేట్టయన్ మేకర్స్ కూ భారీగానే ముట్టజెప్పినట్లు టాక్. ఇక థియేట్రికల్ రిలీజ్ తర్వాత నాలుగు వారాల కు ఓటీటీకి వచ్చేలా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఈ లెక్కన నవంబర్ 7 న లేదా 9న వేట్టయన్ ఓటీటీలోకి రానుందని సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు తెలుస్తోంది. లైకా ప్రొడక్షన్ బ్యానర్ పై సుభాస్కరన్ నిర్మించిన వేట్టయన్ లో రజనీతో పాటు మంజు వారియర్, బిగ్ బీ అమితాబ్ బచ్చన్, మంజు వారియర్, ఫహద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, కిశోర్, అభిరామి, రితికా సింగ్, దుషారా విజయ్, రోహిణి ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ కు అనిరుధ్ రవిచందర్ సంగీతమందించారు. కాగా తాజాగా వేట్టయన్ మూవీ యూనిట్ థ్యాంక్స్ గివింగ్ మీట్ పేరుతో చెన్నైలో సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. ఈ వేడుకల్లో చిత్రబృందంతో పాటు పలువురు మీడియా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సక్సెస్ సెలబ్రేషన్స్ కు హాజరైన ప్రతి ఒక్కరికీ బిర్యానీతో సహా విందు భోజనాలు వడ్డించారు.

## నాగచైతన్య-శోభితా పెళ్లిపనులు ప్రారంభం..

నటుడు నాగచైతన్య, నటి శోభితా ధూళిపాళ్ల పెళ్లి పీటలెక్కనున్న విషయం తెలిసిందే. ఇటీవల వీరి నిశ్చితార్థం వేడుకగా జరిగింది. తాజాగా పెళ్లి పనులు ప్రారంభమయ్యాయి. పసుపు దంచుతున్న ఫొటోలను శోభితా తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'గోధుమరాయి పసుపు దంచడంతో పనులు ప్రారంభమయ్యాయి' అని క్యాప్షన్ పెట్టారు. ఎరుపు రంగు, గోధుమ వర్ణం పట్టు చీరలో శోభిత మెరిసిపోతూ కనిపించారు. ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్‌గా మారాయి. పెళ్లి ఎక్కడ, ఎప్పుడో చెప్పాలని అభిమానులు కోరుతున్నారు. ఇటీవల శోభితతో దిగిన ఫొటోను నాగచైతన్య షేర్ చేశారు. వీరిద్దరూ ట్రెండీ లుక్స్‌లో ఉన్న ఆ ఫొటో కూడా క్షణాల్లో నెటిజన్లను ఆకర్షించింది. చై-శోభిత ఎంతోకాలం నుంచి స్నేహితులుగా ఉన్నారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ఆగస్టు 8న వీరి నిశ్చితార్థం జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వేడుకలో కుటుంబ పెద్దలు, అత్యంత సన్నిహితులు పాల్గొన్నారు. ఇక, సినిమాల విషయానికి వస్తే.. శోభిత ధూళిపాళ్ల 2013లో ఫెమినా మిస్ ఇండియా టైటిల్ విన్నర్‌గా నిలిచారు. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. నాగచైతన్య 'తండేల్'తో బిజీగా ఉన్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో ఇది రూపొందుతోంది.



## రాహుల్..ఇక కష్టమే.. నమ్ముకున్న ప్రతిసారీ వైఫల్యమే
## ఇక టెస్టుల్లోనూ చోటు అనుమానమే



కేఎల్ రాహుల్. ఈ పేరు వినగానే అపార ప్రతిభావంతుడు అనే అభిప్రాయాలు వినిపిస్తాయి. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల స్థాయికి చేరుకోగల సామర్థ్యం ఉన్న క్రికెటర్‌గా మాజీలు, విశ్లేషకులు చెబుతుంటారు. కానీ గణాంకాలు చూసినా..నిలకడను పరిశీలించినా కోహ్లీ, రోహిత్ ల దరిదాపుల్లో కనిపించడతను. ఎప్పుడో ఓసారి వారెవా అనిపించే ఇన్నింగ్స్ ఆడడం.. ఆ తర్వాత వరుసగా విఫలమవడం.. జట్టు తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నపుడు చేతులెత్తేయడం.. ఇదీ వరస. ఇలాంటి ఆటతీరుతోనే టీ20 జట్టులో చోటు కోల్పోయాడు. అక్కడ అతడికి పూర్తిగా దారులు మూసుకుపోయాయి. ఇప్పుడు రాహుల్ ఆటతీరు చూస్తుంటే టెస్టుల్లో కూడా తన స్థానానికి ముప్పు తప్పేట్లు లేదు. న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో అనూహ్య పరాభవం చవిచూసింది టీమ్‌ఇండియా. తొలి ఇన్నింగ్స్‌లో మరీ ఘోరమైన ఆటతీరుతో కేవలం 46 పరుగులకే కుప్పకూలింది రోహిత్ సేన. ఆ ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు అందరూ విఫలమయ్యారు. కాబట్టి ఏ ఒక్కరినో నిందించడానికి లేదు. ఐతే రెండో ఇన్నింగ్స్‌లో జట్టు తప్పు సరిదిద్దుకునే ప్రయత్నం చేసింది. ఓపెనర్లలో రోహిత్ శర్మ అర్ధశతకం సాధిస్తే.. యశస్వి జైస్వాల్ 35 పరుగులు చేశాడు. కోహ్లి 70 పరుగుల విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. సర్ఫరాజ్ 150 పరుగుల మేటి ఇన్నింగ్స్‌తో వారెవా అనిపించాడు. రిషబ్ పంత్ 99 పరుగుల సంచలన ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు. కానీ స్పెషలిస్టు బ్యాటర్లలో విఫలమైన ఏకైక ఆటగాడు కేఎల్ రాహులే. అతను 12 పరుగులే చేసి వెనుదిరిగాడు. సర్ఫరాజ్, పంత్ గొప్ప భాగస్వామ్యంతో జట్టును మంచి స్థితికి తీసుకొచ్చారు. వాళ్లు క్రీజులో ఉండగా భారత్‌కు విజయావకాశాలు కూడా కనిపించాయి. కానీ ఆ ఇద్దరూ ఔటయ్యాక స్పెషలిస్ట్ బ్యాటరైన రాహుల్.. మిగతా ఆటగాళ్లతో కలిసి భాగస్వామ్యాలు నెలకొల్పి ఆధిక్యాన్ని 200 దాటిస్తాడనుకుంటే.. పెవిలియన్ చేరిపోయాడు. దీంతో భారత్ ఉన్నట్లుండి కుప్పకూలింది. 107 పరుగుల స్వల్ప లక్ష్యమే ప్రత్యర్థి ముందు నిలవడంతో ఓటమి తప్పలేదు. దీంతో రాహుల్ మీద భారత అభిమానుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అతను మ్యాచ్ అనంతరం పిచ్‌కు మొక్కితే.. టెస్టు కెరీర్ ముగిసిన నేపథ్యంలో చివరగా ఓసారి పిచ్‌కు మొక్కాడని, అతను టెస్టుల నుంచి రిటైరవుతున్నాడని సామాజిక మాధ్యమాల్లో కౌంటర్లు మొదలయ్యాయి. రాహుల్ ఇలా సోషల్ మీడియాలో నెగెటివ్‌గా ట్రెండ్ కావడం ఇది తొలిసారి కాదు. గతంలోనూ ఇలా వైఫల్యాలు, నిలకడ లేమితో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. తనకు జట్టులో స్థానమివ్వడంపై ప్రశ్నలు రేకెత్తాయి. ఐతే గత ఏడాది దక్షిణాఫ్రికాలో సెంచరీ సాధించి తన విలువను చాటాడు. నిలకడ అందుకునే ప్రయత్నం చేశాడు. కానీ ఇప్పుడు మళ్లీ జట్టు ఆశలు పెట్టుకున్న స్థితిలో చేతులెత్తేయడంతో విమర్శలు తప్పట్లేదు. ముప్పు పొంచి ఉంది. టీ20 ఫార్మాట్లో రాహుల్ ఒకప్పుడు జట్టులో కీలక ఆటగాళ్లలో ఒకడు. కానీ ఆ ఫార్మాట్‌కు తగ్గ దూకుడు ప్రదర్శించలేక, నిలకడగా రాణించలేక జట్టులో చోటు కోల్పోయాడు. 2022 ప్రపంచకప్‌లో రాహుల్ ఆటతీరు తీవ్ర విమర్శలకు దారి తీసింది. జిడ్డు బ్యాటింగ్‌తో జట్టు లయనే దెబ్బ తీస్తున్నాడనే విమర్శలు ఎదుర్కొన్నాడు. ఆ ప్రపంచకప్‌లో భారత్ సెమీస్‌లోనే వెనుదిరగడంతో సీనియర్లయిన రోహిత్, కోహ్లి ఈ ఫార్మాట్‌కు కొన్నాళ్లు దూరంగా ఉన్నారు. జట్టుకు యువ రక్తం ఎక్కించే క్రమంలో సెలక్టర్లు రాహుల్‌ను పక్కన పెట్టేశారు. రోహిత్, కోహ్లి ఈ ఏడాది టీ20 ప్రపంచకప్ కోసం జట్టులోకి పునరాగమనం చేశారు. కానీ రాహుల్‌ను మాత్రం సెలక్టర్లు పట్టించుకోలేదు. ఇలా రాహుల్ టీ20 జట్టుకు పూర్తిగా దూరం అయిపోయాడు. వన్డేలు, టెస్టుల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఐతే ఇప్పుడు టెస్టుల్లో తన స్థానానికి ముప్పు తప్పేట్లు లేదు. ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో రాహుల్ గాయపడడంతో ముంబయి యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ కు అవకాశం లభించింది. అతను దీన్ని రెండు చేతులా అంది పుచ్చుకున్నాడు. మూడు అర్ధశతకాలు సాధించాడు. ఇప్పుడు కివీస్‌పై అద్భుత శతకం సాధించాడు. అలాంటి ఇన్నింగ్స్ తర్వాత సర్ఫరాజ్‌ను తప్పించడం కష్టమే అవుతుంది. బంగ్లాదేశ్‌పై సెంచరీ చేసిన శుభ్‌మన్ గిల్‌కు కివీస్‌తో తొలి టెస్టు ముంగిట మెడ నొప్పి రావడంతో సర్ఫరాజ్‌కు ఛాన్స్ దక్కింది. దాన్ని అతను బాగా ఉపయోగించుకున్నాడు. తర్వాతి మ్యాచ్‌కు శుభ్‌మన్ అందుబాటులోకి వస్తే అప్పుడు వేటు వేయాల్సింది రాహుల్ పైనే. గిల్, సర్ఫరాజ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. వీళ్లిద్దరూ నిలకడ కొనసాగిస్తే.. రాహుల్ తుది జట్టులోనే కాదు జట్టులోనే ఉండడం కష్టమవుతుంది. ఇప్పటికే రాహుల్ 53 టెస్టులు ఆడాడు. సగటు చూస్తే 34లోపే ఉంది. పరుగులు 3 వేల మార్కును కూడా అందుకోలేదు. సెంచరీలు 8 మాత్రమే. ప్రధాన బ్యాటర్‌కు ఉండదగ్గ గణాంకాలు కావివి. రాహుల్ జట్టుకు అవసరమైనపుడు ఆడడని, నిలకడ ఉండదనే అభిప్రాయం కివీస్‌తో తొలి టెస్టు తర్వాత ఇంకా బలపడింది. ఈ నేపథ్యంలో తన టెస్టు కెరీర్ ప్రమాదంలో పడ్డట్లే.

## '100 శాతం నొప్పి లేదు- అస్ట్రేలియా టూర్‌కు రెడీ!'

### - ఫిట్‌నెస్‌పై షమీ అప్డేట్ మహ్మద్ షమీ ఫిట్‌నెస్ అప్డేట్
### - బోర్డర్ గావస్కర్ ట్రోఫీకి రెడీ!



టీమ్‌ఇండియా పేసర్ మహ్మద్ షమీ తన గాయం గురించి స్వయంగా అప్డేట్ ఇచ్చాడు. ప్రస్తుతం తాను మోకాలి గాయం నుంచి కోలుకున్నానని షమీ స్పష్టం చేశాడు. ఆస్ట్రేలియాలో జరగనున్న బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో పునరాగమనమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించాడు. త్వరలోనే బంగాల్ తరపున రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడతానని తెలిపాడు. ప్రస్తుతం తాను 100 శాతం ఫిట్‌నెస్‌తో ఉన్నానని చెప్పుకొచ్చాడు. రీసెంట్‌గా ఓ కార్యక్రమంలో పాల్గొన్న షమీ, మీడియాతో ఈ వ్యాఖ్యలు చేశాడు.'100 శాతం ఫిట్' 'ప్రస్తుతం నేను గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాను. ఆస్ట్రేలియాతో సిరీస్‌తో టీమ్‌ఇండియాలో రీ ఎంట్రీ ఇవ్వడమే నా లక్ష్యం. నిన్న బౌలింగ్ చేసినందుకు సంతోషంగా ఉంది. అంతకుముందు గాయం తిరగబెడుతుందనే భయంతో హాఫ్ రన్నింగ్‌తోనే బౌలింగ్ చేశా. కానీ నిన్న బౌలింగ్ చేసినప్పుడు ఏం ఇబ్బంది కలగలేదు. 100శాతం ఫిట్‌నెస్‌తో బౌలింగ్ చేశా. ఫలితంగా బాగుంది. గాయం నొప్పి పెట్టలేదు. ఆస్ట్రేలియా సిరీస్‌కు నేను రీఎంట్రీ ఇస్తానా అని చాలా మంది ఆలోచిస్తున్నారు. అది తేలడానికి ఇంకా కొంత సమయం ఉంది' అని షమీ తెలిపాడు.కాగా, షమీ నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ మారాయి. ఈ నేపథ్యంలో షమీ ఇంకా ఫిట్‌నెస్ సాధించాల్సి ఉందని టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. న్యూజిలాండ్‌తో టెస్టు అనంతరం మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. ఫిజియో, వైద్యులతో కలిసి షమీ తీవ్రంగా శ్రమిస్తున్నాడని కెప్టెన్ తెలిపాడు. షమీ విషయంలో రిస్క్ తీసుకోదల్చుకోవడం లేదని పేర్కొన్నాడు. షమీ వందశాతం ఫిట్‌గా ఉండాలనేదే తమ ఆకాంక్ష అని, అతడి మోకాలి గాయం మళ్లీ తిరగబెట్టిందని వెల్లడించాడు. అయితే షమీ తాను గాయం నుంచి 100 శాతం కోలుకున్నానని తాజాగా చెప్పడం గమనార్హం.ఏడాదిగా జట్టుకు దూరం ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2023లో షమీ అదరగొట్టాడు. ఎవరూ ఊహించని విధంగా టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. అయితే ఈ టోర్నీలోనే షమీ గాయపడ్డాడు. దీంతో ఈ ఏడాది ఆరంభంలో మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఏడాదిగా టీమ్‌ఇండియాకు దూరమయ్యాడు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918